# న్యాయం

## భమిడి వెంకటేశ్వర్లు

దిగాలుగా యింట్లోకి అడుగుపెట్టాడు రమణమూర్తి అతన్ని చూడగానే జగన్నాథంకు విషయం బోధపడింది వెంటనే పలకరించేందుకు మనసంగీకరించలేదు అందుకే పేపరు చదవసాగాడు అయిదు నిముషాల తరువాత రమణమూర్తి ఆయన ముందుకు వచ్చి కూర్చున్నాడు కిందవున్న పేపరులోని ఓ పేజీని తీసుకుని చదవబోయాడు

ఇంతకీ యిల్లు దొరికిందా? ముందుగా జగన్నాథం అడిగాడు రమణమూర్తి ఆయనకు ప్రస్తుతం అల్లుడు అంతకుమించి మేనల్లుడు

ఇళ్ళు లేకేం అందుబాటులోనే లేవు వెటకారం కోపం ధ్వనిస్తూ అన్నాడు రమణమూర్తి

అతను జగన్నాథంకు మూడేళ్ళ క్రితం అల్లుడయ్యాడు విశాఖపట్నం నుంచి హైదరాబాదు ట్రాన్సఫరు అవటంతో మకాం మారింది ఇంటి కోసం తిరగటంతో మామయ్య యింట్లోనే వుంటున్నాడు యిరవై రోజుల నుంచి

అసలు పెళ్ళితోటే సమస్యలు బయలుదేరుతాయి కాబోలు విచారంగా అన్నాడు రమణమూర్తి

పెళ్ళాం చేసిందిప్పుడు హాయిగా పెళ్ళాం వచ్చింది మీ అమ్మకు ముప్పయి వేలు కట్నం మిగిలింది ఇంతకన్నా ఏంకావాలి! అయినా సమస్యలు యిబ్బందులు మనుషులకి రాకపోతే ఎవరికొస్తాయి? లోకంలో నువ్వు నేను మాత్రమే కాదుగా వున్నది! మనలాగ కోట్లమంది వున్నారు ఇల్లు దొరకనంత మాత్రాన అలా బెంబేలు పడిపోవటమేనా? అల్లుడికి ధైర్యం చెప్పసాగాడు జగన్నాథం

రెండు గదులకు నాలుగు వందలు కావాలిట ఎలా అడుగుతున్నారో ఇంతంత అద్దెలు యిచ్చుకుని ఎలా బతకాలి ఏంతినాలి న్యాయం వుండక్కర్లేదూ నాలుకా తాడి పట్టా చిరాకుపడ్డాడు అతను

జగన్నాథం నవ్వేసాడు రమణమూర్తికి బోధపడలేదు

అవును నాయం ఎక్కడుంది ఈ రోజుల్లో ఎందరికి ఆ మాట తెలుసు? విలువ గౌరవం ఎలా యిస్తున్నారు? బస్సులు రైళ్ళు సినిమాలు టిక్కెట్లు ధర పెంచుతున్నా ఎవరు మానేస్తున్నారు? నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకి పెరుగుతున్నా ఎవరైనా తినటం మానేస్తున్నారా? స్కూళ్ళల్లో డొనేషన్లు యివ్వటం లేదూ! వేలుకుమ్మరించి పెళ్ళిళ్ళు చేయటం లేదూ కాబట్టి న్యాయం మన చేతల్లో వుంది మాటల్లో లేదు మనం సర్దుకు పోటంలో వుంది న్యాయం రమణమూర్తికి జగన్నాథం ధోరణి అర్థం కావటం లేదు

ఇప్పుడు న్యాయంకు ఏమయిందని చిరాకుపడ్డాడు అతను

న్యాయం అద్దంలో చూసే ప్రతిబింబంలాటిది నువ్వు చూసే దృష్టి ఉద్దేశం బట్టి ఆ మాటకు అర్థం నిలుస్తుంది జగన్నాథం వివరించాడు

ఇప్పటికీ రమణమూర్తికి అర్థంకాలేదు

ఈ మాత్రం అర్థమయితే వ్యవస్థ యిలా ఎందుకు మారుతుంది! మనుషుల్లో ఆలోచనలు వెర్రితలలు ఎందుకు కలుగుతాయి? ఉద్యోగాల కోసం చదువుతారు కాని దేవుడిచ్చిన తెలివితేటలని సక్రమంగా వుపయోగించుకోరు

ఏమిటి మామయ్యా యీ సుత్తి ఏపాయింటు గురించి చెప్తున్నావు? రమణమూర్తి జగన్నాథం మాటలకు అడ్డొచ్చాడు

అదే వచ్చింది మీతో చిన్న విషయం కూడా అర్థం చేసుకోలేరు నీ పాయింటు గురించే ఇళ్ళు అద్దెల గురించే

అదికాదేమో అనుమానం ప్రకటించాడు రమణమూర్తి

నువ్వు ఎం ఏ ప్యాసయ్యావు ఏం లాభం పొట్టకోస్తే అక్షరం రాదు మీ అమ్మ చదివించింది నువ్వు చదివేవు యూనివర్సిటీ వాళ్ళు యిచ్చిన పేపర్లు అన్సరు చేయటంతో పాసయిపోయావు ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నలకు నోటికొచ్చిన జవాబులు చెప్పావు అదృష్టం పండింది ఉద్యోగం వచ్చింది ముప్పయ్‌వేలు కట్నం తీసుకుని నాకు అల్లుడివయిపోయావు ఇందులో న్యాయం ఎంతుంది ఎక్కడుంది? జగన్నాదం సూటిగా అడిగాడు

రమణమూర్తికి అహం దెబ్బ తింది మాటకు ముందు కట్నం విషయం ఎందుకు ప్రస్తావిస్తావ్? నేనొక్కడినే కట్నం తీసుకుంటున్నానా? తీసుకుని వాళ్ళని చూపించు! నువ్విచ్చిన కట్నం నాకేం యివ్వలేదు మా అమ్మ ఏం చేసిందో వెళ్ళి అడుగు అన్నాడు తీవ్రంగా

అల్లుడి వైపు చూసాడు జగన్నాథం ఎవడో గడి తిన్నాడని నువ్వు గడ్డి తింటావా? ఎందరో పని చేయకుండా జీతం తీసుకుంటున్నారని నువ్వు కూడా అలాగే చేస్తావా? ఒకరు చేసిన తప్పు రెండోవాడు చేయాలని లేదు , ఆవేశంగా అన్నాడు ఆయన

అయినా లక్క ఎడతల్లా వున్న రెండు గదులకు నాలుగు వందలు ఏమిటి మామయ్యా? మరోసారి అన్నాడు రమణమూర్తి

నేనూ ఆ మాటే అంటున్నాను నీకు ఏం అస్తవుందని – ఏమాత్రం పెద ఉద్యోగివని ముప్పయి వేలు అడిగింది మీ అమ్మ? కాబట్టి నీకు న్యాయం కాకపోయినా అడిగిన పెద మనిషిలో న్యాయం వుంది!

మరి నువ్వెందుకు మూడు గదులకు మూడొందలే తీస్కుంటున్నావ్? నలుగురితో పాటే తీసుకోవచ్చు కదా! డబ్బు ఎవరికి అవసరం లేదు? రమణమూర్తి యీసారి సౌమ్యంగానే అన్నాడు

జగన్నాథం న్యాయాన్ని గౌరవిస్తాడు మాట్లాడుతాడు ఎదుటి వాడి కష్టాల్లో ఆదుకుంటాడు ఆయనింట్లో ఒకప్పుడు సుబ్బారావు అనే అతను అదెకుండేవాడు – రెండొందుల యాభై అదె యిస్తూ అతనికో భార్య రెండేళ్ళ కొడుకు వున్నారు పదిహేను వందల జీతం వస్తుంది భార్య చాలా పొదుపుగా ఖర్చు చేస్తుంది సుబ్బారావు ఓ ప్రభుత్వ కంపెనీలో ఉద్యోగం చేస్తాడు ఆ కంపెనీ కాంటీనులో ఏభై పైసలకే భోజనం లభించటంతో అతను అక్కడే తింటాడు రాత్రి మాత్రం యింట్లో తప్పదు కాబట్టి! ఆ కంపెనీకి ఆదివారం మధ్యాహ్నం సోమవారం సెలవు కావటంతో సుబ్బారావు ఆ మూడు పూటలు యింటికి తాళం వేసి స్నేహితుల యింటికో బంధువుల యింటికో వెళ్ళిపోతాడు – సతీసమేతంగా పునర్దర్శనం మంగళవారం ఉదయం మాత్రమే ఇలా చేయకపోతే ఎలాగో వుంటుంది ఆ దంపతులకు!

ఇంటి అద్దె ఇచ్చేప్పుడు గోల పెట్టేవాడు సుబ్బారావు లోకంలో వున్న సమస్యలు బాధలు యిబ్బందులు తనకేవున్నట్లుగా మాట్లాడతాడు

ఎదుటవాడు సత్యహరిశ్చంద్రుడుగా భావిస్తాడు జగన్నాదం మీరు బాధపడకండి అద్దెలో పాతిక రూపాయలు తగ్గించి యివ్వండి అంతకన్నా తగ్గించటం నావల్ల కాదు నేను అప్పు తెచ్చి వడీలు చెల్లిస్తున్నాను నా పరిస్థితి కూడా అర్థం చేసుకోండి అప్పటికే మిగిలిన వారికంటే వంద రూపాయలు తగ్గించే మీకు యిల్లు యిచ్చేను ఇది గ్రహిస్తే చాలు అన్నాడు

థాంక్స్ చెప్పాడు సుబ్బారావు

ఆ మినహాయింపు ఏడాదిపాటు కొనసాగింది

ఆ ఏడాదిలోనే అతను సోఫాసెట్టు గ్రైండరు వాషింగు మెషీను టేపు రికార్డరు టీ వీ ఎయిర్‌కూలరు కొనేసాడు

జగన్నాథం ఆశ్చర్యపోయాడు ఇవన్నీ ఎలా కొనగలిగారు! పది రూపాయల కరెంటు యిచ్చేందుకే మళ్ళీ నెల యిస్తాను అంటారు మీరు అన్నాడు ఆయన ఓ రోజు - సుబ్బారావు యిబ్బందులు తెలియటం వల్ల

జవాబు లేదు ముప్పయ్ రెండు పళ్ళు బయట పెట్టాడు సుబ్బారావు ఆ తరువాత జగన్నాథంకు సుబ్బారావు స్నేహితుల ద్వారా తెలిసిన విషయం - అతనికి సమస్యలు లేవని ధనవంతుడని బాంకు డిపాజిట్లు వున్నాయని అదె తప్పించుకోటానికే వేషాలు వేస్తాడని

ఇలావుండగా ఓ రోజు చెప్పాడు సుబ్బారావు నాకు కంపెనీ క్వార్టరు అలాట్ చేసింది మళ్ళీ నెలలో ఖాళీచేస్తాను అని

మీ యిష్టం మీరు బాగుపడటం కంటే ఏం కావాలి అని మాత్రం అన్నాడు జగన్నాథం

సుబ్బారావు వెళ్ళిపోగానే ప్రస్తుతం వున్నవాళ్ళు అద్దె కొచ్చారు వాళ్ళకి అంతకే అద్దె కిచ్చాడు అదే వాటాకు మిగిలిన వాళ్ళు నాలుగు- అయిదు వందలు మధ్య అదె తీస్కుంటారు అయితే యీ విషయం అదె కుండే వాళ్ళకి తెలియకపోతే కదా అందుకే ఓ ఏభై పెంచి వుంటున్నారు

మామయ్యా పోనీ ఆ వాటా ఖాళీ చేయించి నాకే యిస్తే సరిపోదూ మాటల మధ్యలో అన్నాడు రమణమూర్తి

ఆ పనిమాత్రం నేను చేయను వాళ్ళంతట వాళ్ళు వెళ్ళాలి అద్దె పెంచటం నా కిష్టం వుండదు ఈ విషయాలు మీ అమ్మకు తెలుసు అయినా మేనల్లుడివయితే నా దగ్గరే వుండమనే వాడిని కాని నువ్వు అల్లుడు అయిపోయావు హోదా అంతస్థు పెరిగింది నీకు మరో విషయం అల్లుడిని యింట్లో పెట్టుకొంటే పంటికింద రాయిలాగే వుంటుంది పరిస్థితి నా యింట్లో వుండాల్సిన ఖర్మ నీకేమిటి? పదిహేనొందల జీతగాడివి ముప్పయ్ వేల కట్నం తీసుకున్నవాడివి నాలుగొందలు నీకు ఓ లెక్కా తలచుకుంటే ఎంతైనా యివ్వగలవు జగన్నాంథకి చాలా నిక్కచ్చిగా మాట్లాడే స్వభావం వుంది

పోతే ఓ పని చేస్తావా! అడిగాడు రమణమూర్తి

ఏం చేయాలన్నట్టు చూసాడు జగన్నాథం

ఏంలేదు నువ్వే నాకు యిల్లు చూపించు ఇంటి యజమానిగా నీకు అద్దె తగ్గించి చెప్తారు పైగా నీ కూతురు కూడా నీకు దగ్గర్లోనే వుంటుంది

ఆ పని నేను చేయలేను ఇప్పటికి పదిహేనేళ్ళు అద్దె యిళ్ళకోసం తిరిగాను ఇప్పుడు సొంత యిల్లు వుంచుకుని నీకోసం తిరగలేను

ఏమిటి మామయ్యా నేను నీ అల్లుడినే కదా?

నువ్వు ముప్పయ్ వేలు తీసుకుని మరీ అల్లుడివయ్యావు కట్నం తగ్గించుకోమని మీ అమ్మతో చెప్తే ఏమందో నీకు తెలియదా? జగన్నాథం ఉత్తరీయంతో కళ్ళు అదు కున్నాడు

రమణమూర్తి తల్లి జగన్నాథం యింట్లోనే పెరిగింది ఎస్సెల్సీ వరకూ చదువు చెప్పించి టీచరు ట్రయినింగులో చేర్పించాడు ఉద్యోగం కోసం ప్రయత్నించాడు అయిదొందలు కట్నం యిచ్చి పెళ్ళి చేసాడు సలంకు అయిదు వేలు సర్దాడు ఇల్లు కట్టేందుకు పదివేలు అప్పుగా యిచ్చాడు ఇంత చేసినా ఆమెకు తృప్తి - కృతజ్ఞత లేదు

ముప్పయ్ వేలు యిమ్మను వాడిని అని తండ్రి ద్వారా కబురు చేసింది


జగన్నాదంకు చెల్లెలుతో వియ్యం అందుకోవాలని వుండటంతో సరే అన్నాడు ఇప్పటికీ తన కొడుక్కి పై సంబంధం చేసి వుండాల్సిందని ఆమె బాధిస్తూ వుంటుంది

న్యాయం అంటే ఏమిటి నీ ఉదేశంలో?

చటుక్కున అడిగాడు జగన్నాథం

రమణమూర్తికేం చెప్పాలో తోచలేదు

ఎన్నికల్లో నాయకులు వల్లించే వాగ్దానాలు చేయకపోవటం వారి దృష్టిలో న్యాయమా పదవులు హోదాల కోసం అడ్డదారులు తొక్కేవారిలో న్యాయం వుందనా పరీక్షల్లో దొంగతనంగా పేపర్లు సంపాదించి కాపీలు కొట్టే వాళ్ళల్లో న్యాయం వుందా కన్న ఎల్లలకు పాలు యివ్వకుండా స్తనాల ఆకృతి పెంచుకునేందుకు డబ్బా పాలు అలవాటు చేసే తల్లులు భర్తల పక్కల్లో వాలటం న్యాయమా లంచాలు పట్టే



# శవఘోష

బ్రతికిన రోజుల సమాజ కల్పిత
భూర్యసమానత లెన్నో చూశాం
రోషసముద్భవ భావ హయమ్ముల
నాయస శృంఖలతో కట్టేశాం
ఆగ్రహ గజముల హృదంతరాళము
ఘన తిమిరాంధువు నందున త్రోశాం
హృత్కుడ్యమ్ముల నెత్తురు సిరాతో
పీడిత మానవ గాథలు వ్రాశాం
మా బ్రతుకు ముగిసింది మా క్రోధ మిగిలింది
నివురు గప్పిన నిప్పు చెలరేగి మండింది
మా ఓర్పు నగ్గిల్లి మంటలో గలిసింది
మా మనసు భుజగమై బుసలు గొట్టింది
ఆవంది మమ్ములను నరికొంది కాల్చడం
ఆవంది వివిధ రీతుల మమ్ము పూడ్చడం
శ్రీగంధ భూరుహము ఖండముల కొందరిని
చింత మ్రానుల పేళ్ల చితి గూర్చి కొందరిని
ఎండి ఎండని పచ్చి పిడకలన్ కొందరిని
మండి మండని ముండ్ల కంపలన్ కొందరిని
గొప్ప వారల చితుల కాలి మిగులుగ నున్న
చిదుగు బొదుగులు కూర్చి చితి పేర్చి కొందరిని
మీరేల మమునట్లు దహనమ్ము చెయ్యాలి

మేమేల మీ యెడల సహనమ్ము చూపాలి
నవధాన్య నవరత్నముల జల్లి కప్పించు
పాలరాతి సమాధు శిలలనో కొందరికి
చాలి చాలని గుంతలో బూడ్చు జంబుకము
బయట లాగెడు దుర తెందుకో కొందరికి
మీరేల మమునట్లు ఖననమ్ము చెయ్యాలి
మేమేల మీ యెడల గౌరవము చూపాలి

వల్లకాటును నైన సమత వర్ధిల్లాలి
చెల్లరాదిచ్చోట రాజు పేదా తేడ
ఆవంది అందరిని ఒకరీతి పూడ్చండి
ఆవంది అందరిని ఒకరీతి కాల్చండి
కాల్చాక పూడ్చాక ప్రేతమ్ములే మాము
ప్రేతమ్ము లయ్యాక లేదు మాకే కొరత
తిండితో పని లేదు గుడ్డతో పని లేదు
కొంపతో పని లేదు మా రాజ్యసీమలో
మా సంఖ్య మా బలము మా తరో మహిమమ్ము
మా బృంద భావమ్ము నిరుపమానమ్ము
పంచత్వమొందాక పంచభూతప్రాప్తి
ఈ మహా సృష్టిలో లీనమౌతాము
బ్రతికినప్పుడు మేము మీ మధ్య నలిగాము
ప్రేతమ్ములయి యిపుడు మీపైని అలిగాము

అలిగి మానవు పైని ధ్వజము నెత్తెదము
అక్రమమ్ముల గాంచి నెత్తి మొత్తెదము
అప్పుడప్పుడు సృష్టి కనులిప్పి కేస్తుంది
క్షామమ్ము వర్షమ్ము భూకంప మంటుంది
నది పొంగు ఉప్పెనలు పెనవాయువంటుంది
మానవుని మానవుడె వధియింప కేస్తుంది
మాకు జరిగిన ఘోర బహుదుర్న్యాయాలకు
మానవునిపై వేయు ప్రతిఘాతమంటుంది
భూమాత వెచ్చనౌ ఒడిలోన కలిశాక
చితివహ్ని శిఖలందు సతభస్మమయ్యాక
మీకు మాకేలాంటి సంబంధమే లేదు
ప్రేత సంఘము కోరి మీ పైన చలపట్టి
మీ దొక్కలం జీల్చి డోలు కడ్తాము
మీ తోలు తీస్తాము భరతమ్ము పడ్తాము
ఇకనైన తెలుసుకో మానవుడ! మా సత్త
కవడ్దార్ జాగ్రత! కవడ్దార్ జాగ్రత్త!
నరులార! మీ యెడల మమతనిమ్మండి
శ్మశానికానీమ సమత జూపండి
అనుచు శవములు లేచి ఘోషించినాయి
నరులిల్ల భీతిల్ల గర్జించినాయి

—కనమలూరు వెంకట శివయ్య

ఉద్యోగుల్లో న్యాయం వుందా హక్కుల కోసం పోరాడేవాళ్ళు బాధ్యతను మరిచిపోవటంలో న్యాయం వుందా కట్నం కానుకలు లాంఛనాల కోసం పీడించే తల్లిదండ్రుల్లో న్యాయం వుందా

కాని వేలు ఖర్చుపెట్టి స్థలంకొని బోలెడు ఖర్చుచేసి యిల్లుగట్టి– కరెంటు నీరు డ్రైనేజీ మునిసిపాలిటీ వాళ్ళతో పనులు అయ్యేందుకు అడుగడుగునా ముడుపులు చెల్లిస్తూ– ఓ యిల్లు కడితే లెక్క ప్రకారం న్యాయం ప్రకారం అద్దె అడిగితే మాత్రం అన్యాయం కాబోలు!

ఓ లక్ష యింటిమీద పెట్టేబదులు బాంకులో దాచుకుంటే నిశ్చింతగా వచ్చే రాబడి యింటి అద్దెకన్నా ఎక్కువేనేమో!

అయితే సొంత యిల్లు అనే తృప్తి ధీమా అంతకన్నా ఏమి యివ్వలేనిది బహుశా అదేనేమో

అందుకే కాబోలు తెలివైన వాళ్ళు అదెకుంటే తెలివి లేనివాళ్ళు ఇల్లు కడతారన్న సంగతి వెలుగులోకి వచ్చింది!

న్యాయం అంటే అన్యాయం కానిది చెప్పాడు రమణమూర్తి

నామాట విని రామకృష్ణాపురంలో వున్న మీ యింటి స్థలంలో చిన్న యిల్లు కట్టుకుని మీ అమ్మకు ఉత్తరం రాయి హాయిగా నువ్వైనా వుండచ్చు సలహా చెప్పాడు జగన్నాథం

ఇల్లు కట్టటమా ఈ రోజుల్లోనా? ఆశ్చర్య

## న్యాయం

పోయాడు రమణమూర్తి

మరేం చేస్తారేమిటి దాన్ని?

అన్నట్టు మరిచి పోయాను ఆ స్థలం అమ్మేయమని అమ్మ ఉత్తరం రాసింది జేబులో నుంచి ఉత్తరం తీస్తూ చెప్పాడు అల్లుడు

ఎందుకని అయినా మీ అన్నయ్య కట్నంతో స్థలం కొంది నీ కట్నంతో యిల్లు కట్టమని చెప్పు వెటకారంగా అన్నాడాయన

మామయ్యా ఎన్నిసార్లు అలా కట్నం మాట ఉచ్చరిస్తావు చెప్పాగా ఆ కట్నంలో మా వాళ్ళు ఏమి నాకు యివ్వలేదని

అదేనోయ్ రాజకీయం అంటే తమకేమి తెలియదని పెద్ద వాళ్ళ నడ్డం పెట్టుకుని యువకులు ఆడే చదరంగం ఇంతకీ ఏమాత్రం కావాలంటోంది మీ అమ్మ?

ముప్పయి వేలు!

జగన్నాథం భళ్ళున నవ్వాడు రమణమూర్తి ఆశ్చర్యంగా మామయ్య వైపు చూశాడు

లేకపోతే ఏమిట్రా ఆరేళ్ళ క్రితం ఎనిమిది వేలు పెట్టుబడికి యిప్పుడు ముప్పయి వేలు అడుగుతోందా మీ అమ్మ! ఆశకు అంతు వుండద్దూ

ఇది ఆశ ఎలా అవుతుంది మామయ్యా అక్కడ అదే రేటు వుందిట రమణమూర్తి సమరించాడు మరోసారి నవ్వాడు జగన్నాథం

సెంటర్లో వుండి అన్ని సదుపాయాలున్న యింటికి నాలుగు వందలు ఎక్కువంటున్నావు ఊరికి వెలివేయబడి ఏ సౌకర్యం లేని కాళీ స్థలానికి ముప్పయి వేలు కావాలా? ఇదేనా న్యాయం?

రమణమూర్తి ఆలోచిస్తున్నాడు

తన వస్తువే విలువైనదని ప్రతివాడు భావించటంలో తప్పు లేదు కాని దానికీ ఓ పరిమితి అంటూ వుంటుంది ప్రతి విషయాన్ని వ్యాపార దృష్టితో ఆలోచించటం తప్పు ఆడదాన్ని మగవాడిని ఒకే విధంగా పుట్టించిన దేవుడుని మనం లెక్క చేయకుండా మగవాడికి ఓ రేటు సృష్టించి దాన్ని పెంచుకు పోతున్న వ్యవస్థ యిది! జగన్నాథం తన అభిప్రాయాన్ని మరోసారి వివరించాడు

ఇంతకీ ఏం చేయమంటావు మామయ్యా! ఆ యిల్లు తీసుకో మంటావా? అడిగాడు రమణమూర్తి అర్థం కానట్టు

చెప్పవలసింది చెప్పాను నేను ఆలోచించుకోవలసింది నిర్ణయం తీసుకోవలసింది నువ్వు చెప్పాడాయన

తన తల్లి పెళ్ళి విషయంలో ప్రవర్తించిన తీరుకు జగన్నాథం వ్యవస్థ మీద వ్యాఖ్యానించిన ధోరణికి నగు పడుతూ యింటి కోసం బయలుదేరాడు రమణమూర్తి □